జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 10 జనవరి 2026 పేజీలు : 14




2 లో..



ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## హైవేపై రోడ్డు భద్రత చర్యలు

# పరిశీలించిన ఎస్పీ నరసింహ

పండుగ ప్రయాణం విషాదం కావద్దు

అవసరమైన చోట భద్రత చర్యలు తీసుకోవాలి

వాహనదారులకు తెలిసేలా డైరెక్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలి

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ...

2 లో..



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

### జిల్లా ఆర్డీవో కృష్ణారెడ్డి

ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జిల్లా ఆర్డీవో కృష్ణారెడ్డి పురపాలక సంఘ



ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్మోహన్ వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు

## ది స్టాండర్డ్ స్కూల్‌లో

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

2



## క్రీడలు మానసిక శారీరక వికాసాన్ని

# పెంపొందిస్తాయి

### జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన యువనేత సిద్ధార్థ

మిర్యాలగూడ,జనవరి 09,( ప్రజాజ్యోతి ): క్రీడలు మానసిక శారీరక వికాసాన్ని పెంపొందిస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,యువనేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం మాడుగుల పల్లి మండలం గుర్రప్ప గూడెంలో జిపిఎల్ - 111 జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. యువకులు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం క్రీడాకారులతో కలిసి బౌలింగ్,బ్యాటింగ్ చేసి ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో పాలుట్ల బాబయ్య, మిర్యాల మధుసూదన్, మారుతి వెంకట్ రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, మోహన్ దాస్, డి నాగరాజు, సిలువేరు శంకర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



2 లో..



## బి ఎల్ ఓ లు బాధ్యతగా పనిచేయాలి

మిర్యాలగూడ శాసనసభ నియోజక వర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)ను బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) అయిన అంగన్వాడీ టీచర్లు పేపర్ వర్క్, ఇంటింటికి తిరిగి చేర్పులు మార్పులు సమర్ధవంతంగా చేయాలని మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు.

# ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### సాంప్రదాయ దుస్తులతో అలరించిన విద్యార్థులు

**నాగార్జునసాగర్ జనవరి 9 ప్రజాజ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




అంబరాన్ని అంటాయి,ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హరిదాసుల వేషధారణలతో అలరించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జానిస్ మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు పండుగల సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనం తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పర్వదినాన్ని అందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు,ముగ్గుల పోటీల వల్ల విద్యార్థులలో సృజనాత్మకత సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జానీస్,పాఠశాల డైరెక్టర్లు హృదయ రాజ్,పేామలత, ఉపాధ్యాయులు ఉపేంద్ర ,వరలక్ష్మి, ఝాన్సీ, సుజాత,రాధా,అరుణ ,ఇందిరా, అనూష, ఉష,రూతు,హసీనా,ఝాన్సీ,రోజా రాణి, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ది స్టాండర్డ్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు









### హరిదాసు వేషధారణ గ్రామీణ కళలను ప్రదర్శించిన విద్యార్థులు

### విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయాలి

### కరస్పాండెంట్ చంద్రశేఖర రావు

**నాగార్జునసాగర్ జనవరి 9 ప్రజా జ్యోతి**

తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాల నిలువెత్తు పండుగ సంక్రాంతి నాగార్జున సాగర్‌లోని ది న్యూ స్టాండర్డ్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర రావు అత్యంత వైభవంగా నిర్వహించరు,ఈ వేడుకలు పాఠశాల ఆవరణ లో పల్లెటూరి వాతావరణాన్ని తలపిస్తూ,చిన్నారుల కేరింతల మధ్య పండుగ శోభ సంతరించు కుంది,సంక్రాంతి సంబరాల్లో భాగంగా, ముగ్గుల లోగిలిలో హరిదాసు కీర్తనలు, అలాగే విద్యార్థులు ప్రత్యేకంగా రంగురంగుల గాలిపటాలతో విద్యార్థులు ఆకాశంలో పోటీపడి మరీ పతంగులను ఎగురవేశారు,విద్యార్థుల కేరింతలు,కేకలతో పాఠశాల మైదానం మారుమోగిపోయింది, గాలిపటాలు ఎగురవేయడంలో చిన్నారులు చూపిన ఉత్సాహం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా చిన్నారుల వేషధారణ నిలిచింది, హరిదాసు వేషధారణలో చిన్నారులు తలపైన అక్షయ పాత్ర,చేతిలో చిడతలు పట్టుకుని హరిలో రంగ హరి అంటూ కీర్తనలు పాడుతుంటే సాక్షత్తు హరిదాసులే భూమికి దిగివచ్చారా అన్నట్లుగా అనిపించింది,అలాగే సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్న విద్యార్థులు,గొబ్బెమ్మలు, ముగ్గుల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం తెలుగు సంస్కృతిని ప్రతిబింబించింది,ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చంద్రశేఖర రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మన ఆచార వ్యవహారాలను తెలియజేయడమే మా లక్ష్యం ముఖ్యంగా తెలుగువారి పండుగ సంక్రాంతి విశిష్టతను,హరిదాసుల ప్రాముఖ్యతను నేటి తరం పిల్లలకు వివరించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ లు బాధ్యతగా పనిచేయాలి

### - సిడిపిఓ రేఖల మమత

**మిర్యాలగూడ,జనవరి 09,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)ను బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) అయిన అంగన్వాడీ టీచర్లు పేపర్ వర్క్, ఇంటింటికి తిరిగి చేర్పులు మార్పులు సమర్ధవంతంగా చేయాలని మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టరేటు ఓపెన్ కాన్ఫరెన్స్ హాలులో మిర్యాలగూడ, పట్టణం, మండలం బూతు స్థాయి అధికారుల (బిఎల్ఓల) ఎస్ఐఆర్ పేపర్ వర్క్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా పేపర్ వర్క్ పూర్తయినా తర్వాత ఇంటింటికి తిరిగి జాబితాలో ఉన్న లేని వారిని గుర్తించి చేర్పులు మార్పులు చేయాలని ఆమె కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణ పరిధిలో వంద శాతం పెంచాలని ఆమె అన్నారు. మిర్యాలగూడ మిర్యాలగూడ పట్టణం, మండలం లో మ్యాపింగ్ వేగవంతం చేయాలని ఆమె కోరారు. బాధ్యతగా పని చేయాలని మమత అన్నారు. సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి, ఇంచార్జీ తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గణాంక అధికారి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



# హైవేపై రోడ్డు భద్రత చర్యలు పరిశీలించిన ఎస్పీ నరసింహ

### పండుగ ప్రయాణం విషాదం కావద్దు

### అవసరమైన చోట భద్రత చర్యలు తీసుకోవాలి

### వాహనదారులకు తెలిసేలా డైరెక్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలి

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ...

**కోదాడ రూరల్.జనవరి 9( ప్రజా జ్యోతి )**

సంక్రాంతి పండుగ జాతీయ రహదారి 65 పై అధిక వాహనాల రద్దీ ఉంటుంది దీని దృష్ట జాతీయ రహదారి 65 రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు స్థానిక డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డి లతో కలిసి జాతీయ రహదారి 65పై కోమరబండ వై జంక్షన్ వద్ద తీసుకున్న రోడ్డు భద్రత చర్యలను, రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాహనాలు నిలిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత జాతీయ రహదారుల అధికారులతో కలిసి అవసరమైన చోట భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులకు తెలిసేలా డైరెక్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు.వాహనదారులు వేగాన్ని నియంత్రించుకోవాలని నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు, పండగ ప్రయాణం విషాదం కారాదని అన్నారు.



# నీళ్ల కోసం బిందెల పోరూ గ్రామపంచాయతీ ఎదుట మహిళల ధర్నా!

రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళల ఆవేదన



**తుంగతుర్తి, జనవరి 9,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో గత రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ... రెండు నెలల నుండి నల్లాలు రాక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యవర్గం నిమ్మకు నీరేత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పండుగ దగ్గరికి వస్తున్న కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక బోర్ల కానుండి బిందెలతో మోసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తమకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నూరు పూర్ణమ్మా, కటకం ఈశ్వరమ్మ , లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మా, తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రామ, జ్యోతి, కటకం రవి, బొంకూరి మల్లేష్ , తడకమళ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో అలరించిన సంక్రాంత్రి సంబరాలు

## ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నాంపల్లి,జనవరి,09(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు రంగురంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషధారణలో సంక్రాంతి పండుగకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటిముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వెలిగించి ఆ మంటల్లో పిడకలు వేసి,ఆ పిడకల భస్మాన్నీ నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చెడు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను బోగి మంటల్లో వేయాలన్నారు. అదేవిధంగా రేగి పండ్లను నీళ్ళలో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని, పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటలతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కోడి ప్రీతి, కోడి శృతి, డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి

**తుంగతుర్తి, జనవరి 9,(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ పీ, మల్లయ్య అన్నారు. శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి



సంబరాలు విద్యార్థులతో కలిసి వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు, భోగి మంటలు తో పాటు ముగ్గుల పోటిలు నిర్వహించారు. పాఠశాల లో పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గోపాల్,సురేష్,రామచంద్రూ,రమేష్,ఈరోజీ,అనిత సునీత,సరిత,ఉమా, రాధ,స్వప్న, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెల్లవారు జాము ఘోర రోడ్డు ప్రమాదం.. తెల్లారిపోయిన వలస కూలీల బ్రతుకులు

**సిమెంట్ ట్యాంకర్ ను ఢీ కొన్న డిసిఎం**

**ముగ్గురు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**

**టైల్స్ మీదపడి బీహార్ వలస కూలీలు దుర్మరణం**

**మిర్యాలగూడ, జనవరి 09,(ప్రజాజ్యోతి):**

తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బీహార్ కు చెందిన వలస కూలీల బ్రతుకులు తెల్లారిపోయాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం శివారు ఈదులగూడా చౌరస్తా వద్ద అద్దంకి –




నార్కట్ పల్లి రోడ్డు పై శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సిమెంట్ ట్యాంకర్ ను డీసీఎం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా,మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ శంషాబాద్ నుండి పల్నాడు జిల్లా వినుకొండ కు డీసీఎంలో ఇటాలియన్ మార్బుల్ టైల్స్ తరలిస్తున్నారు.టైల్స్ అమర్చేందుకు డిసిఏం లోనే టైల్స్ కంపెనీ వారు బీహార్ రాష్ట్రం మూజఫర్ పూర్, పరిసర ప్రాంతాలకు చెందిన సంతోష్ (26),సూరజ్ (25),వీరు (27), సంజీత్, కిషన్ కుమార్, సికిందర్ లను పంపించారు. ఈ క్రమంలో దామరచర్ల నుండి





సిమెంట్ ట్యాంకర్ లారీ కోదాడ వైపు వెళ్తూ ఈదులగూడ చౌరస్తా వద్ద మలుపు తిరుగుతుండగా డి సి ఎం అతి వేగంగా ఢీ కొట్టడం తో టైల్స్ కూలీల మీద పడడంతో, తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ముగ్గురు సంతోష్, సూరజ్, వీరు లు మృతి చెందగా,మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను మిర్యాలగూడ లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సిఐ నాగభూషణరావు లు పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా క్రేన్ సహాయంతో రహదారిపై నుండి లారీ, డీసీఎం లని పోలీసులు తొలగించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న వన్ టౌన్ సి ఐ నాగభూషణ రావు తెలిపారు.

# దేశ యువతకు సన్మార్గాన్ని చూపిన స్వామి వివేకానంద

## – ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్



**మిర్యాలగూడ, జనవరి 09,( ప్రజాజ్యోతి ):**

దేశ యువతకు సన్మార్గాన్ని, లక్ష్యసాధనకు మార్గాన్ని చూపిన ఘనత స్వామి వివేకానందదేనని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఏబీవీపీ మిర్యాలగూడ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక సినాప్సి జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు దేశ యువతకు మార్గదర్శనం అన్నారు. ఆత్మనూన్యతతో బాధపడుతున్న భారతీయులకు వారిలో ఉన్న శక్తిని తట్టి లేపి కార్యసాధకులుగా, కర్తవ్యసాధకులుగా మలిచిన ఘనత స్వామి వివేకానంద ది అన్నారు. ఆయన ప్రేరణతో స్వతంత్ర సంగ్రామంలో బాలగంగాధర్ తిలక్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి వారు ఎందరో ప్రేరణ పొంది భారతీయులకు దార్శనికులయ్యారని అన్నారు. చికాగో సర్వమత సమ్మేళనంలో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచాన్ని భారత్ వైపు తొంగి చూసేలా చేసిందన్నారు. స్వామి వివేకానంద ప్రేరణతో ఏర్పడిన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచి దేశం కోసం పనిచేస్తుందన్నారు. విద్యార్థులు యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫార్మా విషన్ కో కన్వీనర్ శివ, నగర శాఖ సంయుక్త కార్యదర్శి మనోజ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫణిగిరి గ్రామంలో ఉచిత వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమం...



**నాగారం, జనవరి 09 ప్రజా జ్యోతి.**

ఫణిగిరి గ్రామంలో శుక్రవారం నాడు పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వీల్‌చైర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో స్వావలంబనతో జీవించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అవసరమైన వారికి సహాయ హస్తం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల భాను ప్రకాష్ యాదవ్, గ్రామ కార్యదర్శి సురేష్, చిలుకూరి జాన్ వెస్లీ, సంసోన్‌తో పాటు గ్రామస్తులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హాలియా,జనవరి9(ప్రజా జ్యోతి)**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం హాలియాలోని శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనటువంటి సంక్రాంతి పండుగను జరుపుకోవడం హర్షినీయమన్నారు. గ్రామీణ వాతావరణాన్ని ఉట్టిపడేలా విద్యాసంస్థల్లో పండుగలు జరపడం ద్వారా విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై మరింత గౌరవం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లను వాయనం గా పోసి ఆశీర్వదించారు. అనంతరం భోగి మంటలను వేసి



విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం యడవల్లి సుజిత, కోఆర్డినేటర్ ఎమ్మెన్నార్ పాఠశాల ఇంచార్జ్ యాస్మిన్, ఏవో నరేందర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వేడుకలతో గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో సంక్రాంతి సందడి

**గరిడేపల్లి,జనవరి 09(ప్రజా జ్యోతి):**

సెలవుల సందర్భంగా మండల కేంద్రంలోనీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. భోగి,సంక్రాంతి,కనుమ పండుగల విశిష్టతపై విద్యార్థు లకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి,సంప్రదాయా లపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆనందంగా పాల్గొని సంక్రాంతి సంబురాలను విజయవంతంగా నిర్వహించారని అభినందించారు. విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. సాంప్రదాయ వేష ధారణలో విద్యార్థులు పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు. సాంస్కృతిక కార్యక్రమాలు,పాటలు నృత్యాలు నిర్వహించడంతో పాటు గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబిం బించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు.



# ఘనంగా ఫాతిమా శేక్ జయంతి ఉత్సవాలు

**భువనగిరి,జనవరి 9**

(ప్రజాజ్యోతి)భారతదేశ మొట్ట మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా 30వ వార్డు పహడి నగర్ లో అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సంబంధించిన అంగన్వాడి మెటీరియల్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ లయిక్ అహ్మద్ గారు వారి సొంత డబ్బులతో పిల్లలకు స్టడీ మెటీరియల్ అందించి వారు మాట్లాడుతూ భారత దేశ మొట్ట మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ గారి జయంతి సందర్భంగా ఇట్టి కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ఫాతిమా గారు విద్య కోసం పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేశారని అన్నారు వారు స్వాతంత్ర సమరయోధురాలని



అన్నారు. వారి ఆశా సాధనకై ఇట్టి కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శైలజ మరియు సూపర్వైజర్ నర్మదా మేడం గారు అంగన్వాడి ఆయా ఫౌజియా మరియు నాయకులు మన్సూర్, జాకీర్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ గరిడేపల్లి పాఠశాలపై అధికారుల తనిఖీ

**గరిడేపల్లి జనవరి 09(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలను మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్,ఎంపీడీవో ఆర్.సరోజ,గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం,అన్ని తరగతి గదులు, టాయిలెట్లు,స్టోర్ రూమ్‌లను సమగ్రంగా పరిశీలించగా,అన్ని విభాగాలు అత్యంత పరిశుభ్రంగా,క్రమబద్ధంగా నిర్వహించబడుతున్నట్లు అధికారులు ప్రశంసించారు. అన్ని తరగతులకు సంబంధించిన సిలబస్ పూర్తయినట్లు,



9,10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలలో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్,లంచ్,డిన్నర్ నాణ్యతతో అందిస్తున్నారని ,వంటశాల నిర్వహణ పట్ల కూడా పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 256 మందికి గాను 238 మంది హాజరు కాగా,ఉపాధ్యాయురాల్లు 18 మందికి గాను 18 మంది పూర్తి స్థాయిలో హాజరైనట్లు తెలిపారు. ఈ తనిఖీ లో గ్రామపంచాయతీ కార్యదర్శి జి.నాగేశ్వ రరావు,ఏపీఓ ఆర్.సురేష్, కేజీబీవీ ఎస్ఓ వై.శైలజ,ఉపాధ్యాయు రాల్లు,సీఆర్పీ రామకృష్ణ పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**నాగారం జనవరి 09 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూర్ లో గల తెలంగాణ మోడల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిపారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గురి చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల గురించి సంస్కృతి సంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు ఉపాధ్యాయులు బాలరాజు సోమ సుందర్ లింగరాజు రవి కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ కలింగయ్య మహేష్ లింగయ్య వెంకన్న నరేష్ పిడి మహేష్ సాయిరాం సాధన రాధా విజయలక్ష్మ హసీనా సుమారాణి తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

**నార్కట్ పల్లి, జనవరి 9 ( ప్రజా జ్యోతి ):**

ప్రముఖ సుప్రసిద్ధ క్షత్రం శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర



స్వామి దేవాలయంలో ఈనెల 23 నుండి 30 తారీఖు వరకు జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో వై అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో కలెక్టర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నేతగాని కృష్ణయ్య ఎల్లెందుల కిట్టు, ఉప సర్పంచ్లు వద్దే భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షలు బత్తుల ఉషయ్య , సట్టు సత్తయ్య పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంతోనే రైతుకు లాభం .. యువత ఆసక్తి చూపాలి

## సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (ఇన్‌చార్జ్) డి.నరేష్



**గరిడేపల్లి,జనవరి 09(ప్రజా జ్యోతి):**

రైతులు మరియు యువత సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి ఉజ్వలమైన అవకాశాలు ఉంటాయని కృషి విజ్ఞాన కేంద్రం--గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (ఇన్‌చార్జ్) డి.నరేష్ అన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం



గడ్డిపల్లి ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్),రాజేంద్ర నగర్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతుల కోసం నిర్వహించిన ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్య క్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ,రైతు ఆదాయం రెట్టింపు చేసే పంటలను ఎంచుకోవాలని రసాయన ఎరువు లు,పురుగు మందుల అధిక విని యోగం వల్ల భూమి కాలుష్యానికి గురవుతోందన్నారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా భూ ఆరోగ్యం తో పాటు మానవ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు అని తెలిపారు.సేంద్రియ వ్యవసాయానికి రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉందని,రైతుల తో పాటు యువత కూడా ఈ రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఆవు పేడ, మూత్రం ఆధారంగా సబ్బులు, షాంపులు,అగర్‌బత్తులు వంటి ఉప ఉత్పత్తులను తయారు చేసి అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చు అని వివరించారు. తదుపరి ఎ. కిరణ్ శాస్త్రవేత్త మాట్లాడుతూ కే.వి.కే--గడ్డిపల్లిలో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు,విస్తరణ కార్యకలాపాలు,ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలు,అలాగే రైతులకు అందుబాటులో ఉన్న ఉత్పత్తుల గురించి వివరించారు. శిక్షణ పొందిన రైతులు తమ అను భవాలను పంచుకున్నారు. అనంత రం శిక్షణార్థులకు ట్రైనింగ్ మాన్యు వల్ కిట్,జీవన ఎరువులు,వేప నూనె,పప్పు పిండి,బెల్లం,వేస్ట్ డీ కంపోజర్ వంటి సేంద్రియ ఇన్‌పుట్స్‌ను పంపిణీ చేశారు. చివరగా శిక్షణ పూర్తి చేసిన రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్త లు డి. నరేష్,ఎ. కిరణ్,ఎన్. సుగంధి,ఎ. నరేష్ (ప్రోగ్రాం కంప్యూటర్),బి.ఉపేందర్ (ఆఫీస్ సూపరింటెండెంట్)తో పాటు 50 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు మండలంలో టిపిఎస్ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

## మండల అధ్యక్షడుగా మార్తా నరేష్ యాదవ్

**అడ్డగూడూరు జనవరి 09 (ప్రజా జ్యోతి)**

అడ్డగూడూరు పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ అడ్డగూడూరు మండల అధ్యక్షడు గా మానాయికుంట గ్రామానికి చెందిన మార్తా నరేష్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ బ్రాంఖీ అడ్డగూడూరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో మార్త నరేష్ యాదవ్ ని టీపీఎస్ఎఫ్ అడ్డగూడూరు మండల అధ్యక్షడు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే ప్రధాన కార్యదర్శిగా గర్ధ శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులుగా మంద బాలలక్ష్మ, చీదర కంటి స్వామి, కోశాధికారిగా కనుగు విజయకాంత్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చిత్తలూరి రమేష్, సిహెచ్,నవీన్, జి ,గిరిబాబు, ఎ నరేష్, డి.అనిత, ఆర్. మౌనిక, జి. చంద్రశేఖర్ యు వెంకటేష్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



# అక్షయ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**హాలియా,జనవరి9(ప్రజా జ్యోతి)**

హాలియాలోని అక్షయ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు పతంగుల పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో విద్యను అభ్యసించే బాలురకు పతంగుల పోటీలు,బాలికలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ బిక్షపతి బహుమతులు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి తెలుగింటి సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అన్నారు. విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాల గొప్పదనాన్ని తెలియపరిచేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అద్భుతంగా ముగ్గులు వేసిన విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. కార్య క్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కండి

## సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్

**నాగార్జునసాగర్ జనవరి 9 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక రంగాల వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన జీపు జాత ప్రదర్శన,సభలను విజయవంతం చేస్తూ దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్ పిలుపునిచ్చారు,దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 8వ తేదీ నుండి ఫిబ్రవరి 12వ తేదీ వరకు చేపట్టిన జీపు జాత శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కు చేరుకుంది.ఈ సందర్భంగా ఎస్ కె బషీర్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను రద్దుచేసి 4 కోడ్లు,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి తీసుకువచ్చిన వి బి రామ్ జి చట్టాన్ని, జాతీయ విత్తన,విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్తో జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ



రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ సంఘం సంయుక్తంగా దశలవారీగా నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆనంద్ పాల్,రోశయ్య, గోవింద్, నందికొండ మున్సిపాలిటీ నుండి శివ,తాహెర్,వ్యవసాయ కార్మిక సంఘం నుండి రవి నాయక్,కృష్ణారెడ్డి,కొండలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సర్పంచులు గ్రామాభివృద్ధికి ఆదర్శంగా నిలవాలి

**అవినీతి రహిత పాలనతో ప్రజల మన్నన పొందాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

**గరిడేపల్లి,జనవరి 09(ప్రజా జ్యోతి):**

సిపిఐ సర్పంచులు గ్రామాభివృద్ధికి ఆదర్శంగా నిలిచి,అవినీతి రహిత పాలనతో ప్రజల మన్నన పొందాల ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యం లో నిర్వహించిన సన్మాన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ తరఫున పోటీ చేసి గెలిచిన సర్పంచులు గ్రామాల లో మౌలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి పథంలో గ్రామాలను నడిపించాలని పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా ఉండి,నిజాయితీతో పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలని ఆయన సూచించారు.గానుగబండ,రంగాపురం గ్రామాల్లో సిపిఐ తరఫున



గెలిచిన సర్పంచులు కడియాల పద్మ,కట్ట కళ్యాణితో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానిం చారు.జిల్లాలో సిపిఐ పోటీ చేసిన 8 సర్పంచ్ స్థానాల్లో 6 స్థానాలు గెలుచుకోవడం ప్రజల నమ్మకానికి నిదర్శనమని,పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు,పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,త్రిపురం సుధాకర్ రెడ్డి,యడ్ల అంజిరెడ్డి, వేశాల ఆంజనేయులు,ప్రతాని సైదులు,తిరగమళ్ళ కిరణ్,కట్ట అశోక్,పోకల ఆంజనేయులు, చింతలచెరువు పుల్లయ్య చైర్మన్ సైదులు,పంగ గోవిందు,ఈశ్వరా చారీ,షేక్ నబిసాహెబ్,పీర్ సాహెబ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సమస్యలు ఆలకించి..పరిష్కార మార్గం చూపిన డిఏఓ శ్రీనివాస్ శర్మ

**మిర్యాలగూడ, జనవరి 09,( ప్రజాజ్యోతి ):**

వివిధ సమస్యలతో కలెక్టరేట్ చేరుకున్న వృద్ధుల సమస్యలను ఆలకించి పరిష్కార మార్గం చూపించారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ రేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్ శర్మ. శుక్రవారం సీనియర్ సిటిజన్స్ ఫిర్యాదుల స్వీకరణ కమిటీ సబ్ కలెక్టర్ రేట్ లో సమావేశం నిర్వహించగా మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు భూమి ఫౌతి విషయం లో ఇబ్బందులు పెడుతున్నారు అంటూ ఫిర్యాదు చేయడంతో , ఇరు పక్షలను పిలిపించి విషయం తెలుసుకున్నారు. ఇరువురి వాదనలు విన్న అనంతరం చట్ట ప్రకారం తీర్పు ఇస్తామని ఇరు పక్షలు తీర్పును అనుసరించి నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యురాలు, మిర్యాలగూడ ఐసిడిఎస్ పీవో రేఖల మమత ఉన్నారు.



# మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించాలని కమిషనర్ కు వినతి పత్రం

**నాగార్జునసాగర్ జనవరి 9 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ సిబ్బందికి ఆరు నెలలుగా అందని జీతాలను వెంటనే చెల్లించాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ చింతా వేణుకు సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె బషీర్ మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో వివిధ రంగాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి మున్సిపల్ సిబ్బందికి వెంటనే జీతాలు అందేలా చూడాలని కమిషనర్ని కోరారు,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవి నాయక్,కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపల్ సిబ్బంది శివ,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నార్కట్ పల్లి, జనవరి 9 ( ప్రజా జ్యోతి ):**

సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలల్లో 2026- 2027 విద్యా సంవత్సరానికి, ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఇవ్వనున్నట్లు కట్టంగూరు గురుకులపాఠశాల ప్రిన్సిపల్ కే.శాంతకమణి తెలిపారు. ఆసక్తి కల విద్యార్థులు జనవరి 21 తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు



**ఆలేరు జనవరి 9 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజుపేట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మ కుమారి పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరాచారి, నరేష్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసిన చిలుకు స్వామి

**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శరాజీపేట గ్రామానికి చెందిన సౌత్ సెంట్రల్ రైల్వే యూనియన్ అధ్యక్షుడు చిలుకు స్వామి శుక్రవారం మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా నిర్వహించారు.



# పచ్చదనం కోసం పెద్ద అడుగు

## సర్పంచ్ వెంకటమ్మ చంద్రయ్య

**గరిడేపల్లి,జనవరి 09 (ప్రజా జ్యోతి):**

పచ్చదనం కోసం పెద్ద అడుగు వేస్తున్నట్లు సర్పంచ్ వెంకటమ్మ చంద్రయ్య తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో 2025 -26 సంవత్సరానికి గాను గ్రామ నర్సరీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు, పిల్లలు,మహిళలు అన్నీ ఈ సందర్భంలో పాల్గొన్నారు.గ్రామానికి కొత్త పచ్చదనం,ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణలో ఇది చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు.ఈ నర్సరీలో వివిధ పళ్ల వృక్షలు కూరగాయలు,పూల మొక్కలు వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పచ్చదనం పెరుగుతుందని, పర్యావరణాభివృద్ధికి దోహదపడు



తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్. సరోజ,పంచాయతి కార్యదర్శి నాగే శ్వరావు,టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్.సరిత,వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి,సాంప్రదాయాలు కాపాడుకోవాలి : హెచ్ ఎం శైలెజ



**హాలియా,జనవరి9(ప్రజా జ్యోతి)**

మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాలని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నా బత్తుల శైలజ అన్నారు.శుక్రవారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు వేయడం పొంగల్ వండడం,భోగి మంటలు వేయడం పతంగులు ఎగరవేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు తెలుగు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించారు.ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థులలో సృజనాత్మకత అవగాహన పెరుగుతుందన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి,రవీంద్ర చారి,కొల్లు నరసింహారెడ్డి,రవీందర్,సంధ్య, ఉమా రెడ్డి,వినోద,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రం లోని గర్ల్స్ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్,ప్రైమరీ స్కూల్ లో విద్యార్థిని లకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్ ఎఫ్ ఐ



విద్యార్థి రంగంలో సమస్యల మీద పోరాటం చేస్తూనే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టల విద్యాసాగర్,సభ్యులు ఎం డి లతీఫ్, తిలకు సిద్దు,రేగోటి ప్రశాంత్,రాజు కుమార్ పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు సన్మాన సభ

**ఆది జాంబవ కుల సంఘం అధ్యక్షులు బెంజిమెన్**



**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామ ప్రజాప్రతినిధుల సన్మాన సభ ఆది జాంబవ మాదిగ కుల సంఘం అధ్యక్షులు బెంజిమెన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సందర్భంగా గతంలో సర్పంచులు ఎంపీటీసీలు చేసిన వారికి సన్మానం చేసి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఇందూరి యాద రెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్పెల్లి బిక్షపతి ప్రజా ప్రతినిధులు కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టి.ఆర్ ఫౌండేషన్ పారిశుద్ధ కార్మికుల సేవలకు గౌరవం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి)**

టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న సుమారు 50 మంది పారిశుద్ధ కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ సుమారు రూ.20,000 వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా స్వెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, టి.ఆర్ యువసేన అధ్యక్షులు వల్లందాస్ ప్రవీణ్, రామచంద్రన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ కు మొక్కులు చెల్లించుకున్న సీనియర్ పాత్రికేయులు దూడల సాగర్ అంబిక

**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దూడల సాగర్, అంబికలు శనివారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ దంపతులు మాట్లాడుతూ కాకతీయ సామ్రాజ్యంపై విరోచితంగా పోరాడి నేలకొరిగిన సమ్మక్క సారలమ్మ ను దర్శించుకోవడం సంతోషదాయకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమ్మక్క సారలమ్మ పండుగను తెలంగాణ ప్రజలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద పండుగ సమ్మక్క సారక్క పండగ అని తెలిపారు.



# పెరిక వెంకటేశ్వర్లు పాదయాత్రకు సంఘీభావం తెలిపిన నార్కట్ పల్లి, మరియు కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు

నార్కట్ పల్లి,జనవరి 9,( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా కేంద్రం నుండి యాదగిరిగుట్ట వరకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని చేస్తున్నటువంటి ఎస్సీ సెల్ జిల్లా మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పెరిక వెంకటేశ్వర్ల పాదయాత్ర కు సంఘీభావం తెలిపినకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిరుమర్తి సైదులు,మరియు దళిత సంఘాల రాష్ట్ర నాయకులు చింత సైదులు, చింత లక్ష్మణ్, బందల బిక్షం, సిరిపంగి రామలింగం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, చిరుమర్ ఉపేందర్, జిల్లా చిన్న, చిరుమర్తి రాములు, ప్రముఖ పాత్రికేయ మిత్రుడు గుండెబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ముక్తాపూర్ పాఠశాలలో సంక్రాంతి సందడి

భూదాన్ పోచంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగవల్లులు, హరిదాసు వేషాలు, నృత్యాల ద్వారా పండుగ సంస్కృతిని ఆకట్టుకునేలా ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు పంతులు మధు బాబు మాట్లాడుతూ మన పండుగలు సంస్కృతికి ప్రతిబింబమని, ప్రతి పండుగ వెనుక బలమైన అర్థం, పరమార్థం దాగి ఉన్నాయని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగీత, పద్మ, రేణుక, వంట సిబ్బంది లలిత, జయమ్మ, అటెండర్ భాగ్యమ్మ పాల్గొన్నారు.



# యూరియా మోతాదుకు మించి వాడితే ముప్పే...

**ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖి వెల్లడి**

**నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ**

**యూరియా ఎక్కువ వాడితే రైతుకే నష్టం...**

**నాంపల్లి మండలం వానకాలంలో పత్తి 49 వేల ఎకరాల్లో సాగు**

**యాసంగి సీజన్ లో వరి పంట 39 వేల ఎకరాల్లో సాగు**

**యాప్ బుకింగ్ తో యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుంది**

**నాంపల్లి,జనవరి, 09 (ప్రజా జ్యోతి);**

యూరియాను మోతాదుకు మించి వాడితే నేలసారం దెబ్బతింటుందని మండల వ్యవసాయ అధికారి బండారు శివ వెల్లడించారు. నాంపల్లిలో శుక్రవారం ఆయన ప్రజాజ్యోతి శీర్షికతో



ముఖానికి మాట్లాడారు. యూరియాను మోతాదుకు మించి వాడాలని రైతులకు సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల నేలపై పడే ప్రభావాలను శాస్త్రవేత్తలు తెలిపిన నష్టాలను వివరించారు.

భూసారం తగ్గుదల

యూరియా అధిక వినియోగం వల్ల నేలసారం తగ్గిపోతుంది. దీన్ని శాస్త్రవేత్తలు “పుడమి తల్లి నిస్సారంగా మారిపోతుందని అభివర్ణించారు.

నేల ఆమ్లీకరణ

యూరియా నేలను ఆంగ్లం గా మారుస్తుంది ఇది దీర్ఘకాలంలో పంట దిగుబడిని ప్రభావితం చేస్తుంది.

పోషకాల అసమతుల్యత

నత్రజని అధికంగా వాడటం వల్ల నేలలోని ఇతర ముఖ్యమైన పోషకాలు (భాస్వరం, పొటాషియం వంటివి)మొక్కలకు అందుబాటులో లేకుండా పోతాయి. దీనితో పోషకాల అసమతుల్యత ఏర్పడుతుంది. పంట దిగుబడి మరియు నాణ్యత పై ప్రభావాలు దిగుబడి తగ్గిపోవచ్చు. ఎక్కువ యూరియా వాడితే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం సరికాదు.

సేంద్రియ వ్యవసాయం

సూక్ష్మ పోషకాలను ఉపయోగించడానికి రైతులు దృష్టిపెట్టాలి. దీనివల్ల నేల సారవంతంగా ఉంటుంది.

నాంపల్లి మండలంలో వానకలంలో పత్తి ప్రధాన పంటగా 49000 ఎకరాలలో సాగు

ప్రస్తుత యాసంగి సీజన్ లో వరి పంట 3900 ఎకరాలలో సాగు

యూరియాను వాడే విధివిధానాలు

వరి సాగులో యూరియాను ఒకేసారి కాకుండా వివిధ దశలలో అందించడం వల్ల పంటకు అవసరమైన నత్రజని సక్రమంగా అందుతుంది. మరియు ఎరువు వృధా కాదు. 2026 నాటికి అందుబాటులో ఉన్న వ్యవసాయ సిఫార్సుల ప్రకారం వరిలో యూరియాను మూడు లేదా నాలుగు దశలుగా విభజించి వేయాలి.

యూరియా అందించే ప్రధాన దశలు మరియు సమయాలు ఇక్కడ ఉన్నాయి:

మొదటి దఫా (బాసల్ డోస్)

నాట్లు వేసినప్పుడు లేదా నాట్లు వేసిన వారం లోపు వేయాలి. మొత్తం సిఫార్సు చేసిన యూరియాలో సుమారు 1/3 వంతు లేదా సగం భాగాన్ని కాంప్లెక్స్ ఎరువులతో కలిపి వేస్తారు.

రెండవ దఫా (పిలకలు వచ్చే దశ)

నాట్లు వేసిన 20–25 రోజులకు (పిలకలు వస్తున్న సమయంలో) వేయాలి.ఈ సమయంలో యూరియా వేయడం వల్ల ఎక్కువ పిలకలు రావడానికిసహాయపడుతుంది.మూడవ దఫా (అంకురం వచ్చే దశ)

నాట్లు వేసిన 45–50 రోజులకు (వరి పొట్ట దశకు ముందు) వేయాలి. ఇది గింజలు బాగా నిండటానికి మరియు దిగుబడి పెరగడానికి తోడ్పడుతుంది.

ముఖ్యమైన జాగ్రత్తలు:

యూరియా వేసేటప్పుడు పొలంలో నీటిని తగ్గించి (తేమ మాత్రమే ఉండేలా చూసి), ఎరువు వేసిన 24–48 గంటల తర్వాతే మళ్ళీ నీరు పెట్టాలి.



ఎరువును చల్లేటప్పుడు వేప నూనెను పూసిన యూరియా వాడటం వల్ల నత్రజని వృధా కాకుండా మొక్కకు ఎక్కువ కాలం అందుతుంది.చల్లని వేళల్లో లేదా సాయంత్రం వేళల్లో యూరియాను వాడటం ఉత్తమం.

ఖరీఫ్ లో యూరియా కొరతతో ఇబ్బంది పడే రైతులకు ఊరట

ఖరీఫ్ లో యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరటనిస్తు, తెలంగాణ ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులు తమ పంటకు అవసరమైన యూరియాను సులభంగా బుక్ చేసుకోవచ్చు. పారదర్శకంగా ఎరువులు అందేలా, అక్రమాలను అరికట్టేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. వరి, చెరుకు, మిరప వంటి పంటలకు ఎకరానికి నిర్దిష్ట పరిమితితో యూరియాను బుక్ చేసుకోవచ్చు.

## ఏ పంటకు... ఎన్ని బస్తాలు...

వరి పంట సాగు చేసే రైతులు ఎకరానికి రెండున్నర బస్తాల యూరియాను బుక్ చేసుకోవచ్చు. మిరప, చెరుకు, మొక్కజొన్న, పంటలు సాగు చేస్తున్నట్లయితే... ఎకరానికి ఐదు బస్తాల వరకే బుక్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నారు. అంతకుమించి బుక్ చేసుకోలేరు. 24 గంటల్లోగా తీసుకోకపోతే అది రద్దు అవుతుందని తెలిపారు. ఈ యాప్ బుకింగ్ విధానం వల్ల యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, అర్హులైన రైతులకు మాత్రమే ఎరువులు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తుందని అన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యలు ఏర్పాటు చేసుకోవాలి: ఈ ఎల్ వి భాస్కర్

నాంపల్లి,జనవరి, 09 (ప్రజా జ్యోతి):విద్యార్థులు ఉన్నత లక్ష్యలు ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక




ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే ఉన్నత లక్ష్యలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. కళాశాల స్థాయిలో ఇంటర్మీడియట్ దశ కీలకమన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఇతర ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న స్తోమత లేని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయం అందిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని పలువురు విద్యార్థులకు మెడిసిన్ చదివేందుకు ఆర్థిక ఉపకార వేతనం అందిస్తున్నట్లు తెలిపారు.

**కళాశాలకు వితరణ:**

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ. 40 వేల విలువగల మైక్ సెట్ ,సౌండ్ బాక్స్ లను ఫౌండేషన్ ద్వారా అందజేశారు.కళాశాలలో నిర్వహించిన రంగోలి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కళాశాలలో బోరు వేయిస్తానని, పేదరికంతో ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు, పోటీ పరీక్షల కోసం కళాశాల లైబ్రరీకి తగిన పుస్తకాలు వితరణ చేస్తానని తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లను చేస్తానని, ప్రత్యేక గదులను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఈ ఎఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తదితరులు సర్పంచులు దామెర శోభ సహదేవ్, కడారి శ్రీశైలం యాదవ్, జంపాల రమేష్, ఈ ఎల్ బి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు




మునుగోడు, జనవరి,09, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఏఐ జెఏ సి టి ఓ పిలుపు మేరకు యు.ఎస్. పి సి తరపున దేశవ్యాప్తంగా నిరసన భాగంగా మొదటి దశ కార్యక్రమం లోపాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ జిల్లా బాధ్యులు గేర నరసింహ మాట్లాడుతూ సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరూ అన్ని అర్హతలతోనే ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు కావున ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ఆర్థికంగా మానసికంగా ఉపాధ్యాయులు చాలా నష్టపోతున్నారు.

# పంటల విజయానికి మట్టి కీలకం

### మట్టి నమూనాల పై విద్యార్థులకు అవగాహన

**తుంగతుర్తి, జనవరి 9, (ప్రజా జ్యోతి):**



పంటల దిగుబడులు పెరగాలంటే మట్టి లక్షణాలపై అవగాహన అవసరమని మట్టి నమూనాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి అనే దానిమీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ మండల అధికారులు మాట్లాడుతూ... రైతులు తమ నేల ఆరోగ్యాన్ని తెలుసుకొని సరైన పోషకాలను వాడటం ద్వారా దిగుబడి పెంచుకోవడానికి మరియు ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవడానికి సహాయపడుతుందని అన్నారు.ప్రోగ్రాం ద్వారా నేల పరీక్ష చేసి పంటకు అవసరమైన పోషకాలు గురించి రైతులకు సలహాలు ఇస్తారని తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గి భూసారం పెరిగి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. మట్టి నమూనాలు ఎలా సేకరించాలి పరీక్షలు ఎందుకు చేయాలి, పరీక్షల ద్వారా ఎలాంటి సమాచారం తెలుసుకోవచ్చో వివరించారు. సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ... భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించేందుకు ఈ అవగాహన ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి,వైస్ ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి ,వ్యవసాయ విస్తరణ విస్తరణ అధికారులు పి జోష్ణ , హిమబిందు, సాయి శ్రీజన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

### ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య రిప్రజెంటేషన్ ఇచ్చిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, జనవరి,09, (ప్రజాజ్యోతి)**



మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య కలిసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం మాట్లాడుతూనియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడ చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలని కోరారు.

# ట్రినిటీ స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు

**మునగాల జనవరి 09 (ప్రజా జ్యోతి):--**



మునగాల మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు రకరకాల రంగులతో ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే విధంగా, గ్రామీణ వాతావరణాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపే విధంగా ముగ్గులను వేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ఆటల పోటిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాకబ్ రాజు , కరస్పాండెంట్ వనజ , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సన్మానం

**రామన్నపేట జనవరి 10 ప్రజా జ్యోతి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉప సర్పంచ్ మోటే రమేష్ వార్డు సభ్యులు మోటే మహేష్, బండ కవిత లింగస్వామి, గొరిగే పారిజాత శేఖర్ లను రామన్నపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప గుడి ఆవరణ లో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సిందం లింగయ్య, మిర్యాల మల్లేష్, మోటే మల్లేష్, ఎర్ర అంజయ్య, కడగంచి ఐలయ్య, బర్ల డేవిడ్,గోరిగే కృష్ణ, మల్గా



లింగయ్య, మోటే రాములు, శీలం యాదయ్య, గొరిగే సోములు, చిన్నం రమేష్, మోటె బీరప్ప, వల్లూరి ఐలయ్య, మోటె నరసింహ, గొరిగే నర్సింహ, మోటే గోపాల్, బంగారి మొగులయ్య, కొండే వెంకటేష్, మోటే బోలెష్, బె డిద లింగస్వామి, బెడిద మల్లేష్, మిర్యాల బిక్షం, బర్ల స్వామి, మోటె క్రాంతి, తోటకూరి కృష్ణ, చిన్నం వేణు, మోటి అనిల్, మోటే మదన్, మోటే చక్రపాణి, మిరియాల లింగస్వామి, మోడీ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయాలి

### - తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో బీజేపీ చేనేత సెల్ నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్, బీజేపీ నేత డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు చేనేత కళాకారుల రుణమాఫీ నిధులను వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత భరోసా రూ.24 వేల పథకం, థ్రిఫ్ట్ నిధులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, చేనేత వస్త్రాలను నేరుగా కొనుగోలు చేసి జీవన భరోసా కల్పించాలని కోరారు. అనంతరం దీక్షలో పాల్గొన్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు గంజి బసవలింగం, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డబ్బికర్ రమేష్, మాజీ అధ్యక్షుడు రచ్చ సత్యనారాయణ, నేతలు భరత బాలరాజ్, ఈకే శ్రీనివాస్, భరత్ భూషణ్, చెరుకూరి వెంకటేశం, గంజి సుధర్శన్, వరకాళ వెంకటేశం, బి. రఘు, మేకల చిక్క రెడ్డి పాల్గొన్నారు.




# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మునుగోడు 09, జనవరి: (ప్రజా జ్యోతి)**

మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మదేవిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పాఠశాలలో చిన్నారులకు ముగ్గుల పోటీలు,పతంగి పోటీలు నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులతో కలిసి బహుమతులు అందజేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థిలోని నైపుణ్యాలు వెలికితీయవచ్చు అని



అన్నారు..పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు మొట్టమొదటిసారిగా వచ్చినటువంటి సర్పంచ్ పాలకూరి రమాదేవి,ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ, లను వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ప్రధానోపాధ్యాయులు ధన భార్గవి, ,10 వ వార్డు సభ్యులు నారగొని అనూష జగన్,,11 వ వార్డు సభ్యులు సద్దల కళ్యాణి శ్రీశైలం ఉపాధ్యాయులు,నరసింహ, మురళీ ,వెంకన్న, గ్రామస్థులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



నాంపల్లి,జనవరి, 09 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని బీసీ ,ఎస్సీ, కేజీబీవీ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మండల ప్రత్యేక అధికారి పి. దేవరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో రికార్డులను తనిఖీ చేశారు. వంట గదులు ,స్టార్ రూమ్ పరిశీలించారు. ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ జయరామ్ ను మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించాలని సూచించారు. అన్ని రికార్డులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్లో ఉన్న సమస్యలకు రూ.9లక్షలు మంజూరయ్యాయని, తక్షణమే సమస్యలను పూర్తి చేయించాలని వార్డెన్ లింగయ్యను ఆదేశించారు. విద్యార్థులకు బాత్రూములు, నీటి వసతి సదుపాయం సరిగా లేవని తనిఖీలో గుర్తించారు. వసతి గృహాల సమస్యలపై పూర్తిస్థాయిలో కలెక్టర్ కి నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, కేజీబీవీ స్పెషల్ అధికారి అరుణ, హాస్టల్ వార్డెన్ లింగయ్య, జయరాం, ఉన్నారు.

# గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం ప్రారంభం

**విద్యార్థులు పోటీతత్వంతో చదవాలి**

**నాగారం గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 09(ప్రజాజ్యోతి):**

విద్యార్థులు పోటీతత్వంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నాగారం గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులఅబశ్రీశ్రీకు ఏర్పాటు చేసిన మఅబశ్రీశ్రీధ్యాహ్న భోజఅబశ్రీశ్రీన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో డిబేట్ పీరియడ్ ఉండేదని, డిబేట్ పీరియడ్ పెడితే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు మఅబశ్రీశ్రీధ్యాహ్న భోజఅబశ్రీశ్రీనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మనుమడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కుమారుడు గుంటకండ్ల వేమన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కళాశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్లఅబశ్రీశ్రీ యాదయ్య, అధ్యాపకులు వీడీఎస్ ప్రసాద్, వాసు, గురువయ్య, సైదులు, బషీర్,ఉన్నిసా, వెంకట కృష్ణమాచార్యులు,నవీన్ కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సంక్రాంతి అంటే వినోదం మాత్రమే కాదు,మన సంస్కృతికి మూలం**

**ప్రధాన ఉపాధ్యాయులు శేషు**

నాగార్జునసాగర్ జనవరి 9 ప్రజా జ్యోతి

తెలుగువారి ఆత్మగౌరవానికి,సంప్రదాయా లకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని,నాగార్జునసాగర్‌లోని శ్రీ వేమూరి అబ్రమేశ్వర ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు,ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో జరిగాయి,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన ఆచార వ్యవహారాలను విద్యార్థులకు పరిచయం చేయడమే ఈ సంబరాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు,విద్యార్థులకు విద్యతోపాటు మన సంప్రదాయాలను గౌరవించడం సంక్రాంతి అంటే కేవలం వినోదం మాత్రమే కాదు,మన సంస్కృతికి మూలం అని అన్నారు,ఈ



వేడుకలో విద్యార్థిని విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో పాఠశాలను అందంగా అలంకరించారు,అలాగే విద్యార్థు గాలిపటాల పోటీలు నిర్వహించారు రంగురంగుల పతంగులతో విద్యార్థులు ఆకాశంలో పోటీపడి మరీ ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,చిన్నారుల కేరింతలు,కాట్ కో అంటూ వేసిన కేకలతో పాఠశాల మైదానం మార్మోగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తేర్యాల గ్రామ సర్పంచ్ లతా స్వామి**

**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తేర్యాల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాజ




మోహన్ , వార్డు సభ్యులు, కిసాన్ సెల్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఓబిసి సెల్ అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రాఘవపురంలో ఆధార్ అప్డేట్ సెంటర్ ప్రారంభం

**గ్రామ సర్పంచ్ పరిదే మమతా సంతోష్**

**ఆలేరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో ప్రాథమిక కొన్నత పాఠశాలలో ఆధార్ అప్డేట్ సెంటర్ ను గ్రామ సర్పంచ్ పరిధి మమతా సంతోష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ సెంటర్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్రస్ చేంజ్



బయోమెట్రిక్ ఫోన్ నెంబర్ లింకు అన్ని సదుపాయాలు కలవు కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధల నరేష్, వార్డ్ మెంబర్లు ప్రదీప్ ,రాజబాబు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

**గుండాల, జనవరి 09 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం సమ భావన సంఘ సభ్యులకు అందిస్తున్న ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళ ఈ చీరలను తప్పనిసరిగా పొందాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక భద్రత, సంక్షమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని అమలు చేస్తోందని వారు పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నూతన వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివోఏ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు





**కోదాడ టౌన్,జనవరి 09 (ప్రజా జ్యోతి):**

జోనల్ ఇన్చార్జి స్నేహలత ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. స్నేహలత మాట్లాడుతూ పండగంటే ఒకరికొకరు సహాయం చేసుకుంటూ సుఖసంతోషాలతో ఉండటమే అని అన్నారు. మా విద్యార్థులు అన్ని రంగాలలో ముందు స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గులలో రంగుల మాదిరిగానే జీవితం రంగుల మాయం కావాలని కోరుకున్నారు. విద్యార్థులకు అన్ని విషయాలలో అవగాహన తెలియజేయడమే మా పాఠశాల యొక్క ప్రాముఖ్యత అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ఈ సంక్రాంతి కి పాతదనం పోయి కొత్తదనంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. భోగి మంటలను నిర్వహించి ఆటపాటలతో విద్యార్థులు అందరూ ఆనందించారు. గాలిపటాల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే బండి యజమానులు శిక్ష అర్హులవుతారు

**-5వ, అదనపు జిల్లా జడ్జి చంద్రశేఖర్ రావు**

మిర్యాలగూడ,జనవరి 09,( ప్రజాజ్యోతి ): 18 సంవత్సరాలు నిండని యువకులు డ్రైవింగ్ చేసినట్లయితే వాహనాలను సీజ్ చేయడం తోపాటు, బండి ఇచ్చిన పేరెంట్స్ కు కూడా శిక్ష పడుతుందని, మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె.వి.చంద్రశేఖర్ రావు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రతపై ఏర్పాటుచేసిన, అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు రోడ్డుపైకి వచ్చి వాహనాలు నడపటం నేరమన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలునడపాలన్నారు. దీనివలన వాహనదారులు సురక్షతంగా ఉండటంతో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతర ప్రయాణికులకు కూడ క్షమంగా ఉంటుందన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షతంగా ఉండాలని కోరారు. అవగాహన సదస్సులో ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ్ విద్యార్థులకు అనేక చట్టపరమైన విషయాలపై అవగాహన కలిగేలాగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ధర్మానాయక్, సీనియర్ న్యాయవాదిఏ.నరేందర్రెడ్డి, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఓటమితో కృంగిపోవద్దు.. అండగా నేనుంటా..! యువనేత సిద్దార్థ భరోసా





మిర్యాలగూడ, జనవరి 09,( ప్రజాజ్యోతి ): స్థానిక ఎన్నికల్లో ఓడిపోయామని కృంగిపోవద్దని, రెట్టించిన ఉత్సాహంతో తిరిగి విజయం సాధించేలా ప్రయత్నించాలని అండగా తానుంటానంటూ భరోసా కల్పించారు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ. శుక్రవారం పాములపాడు, భీమనపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో పర్యటించి ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయిన చింతకాయల సైదులు మద్దెల రామదాసు, నక్క వెంకటమ్మ సైదులు ల నివాసాలకు వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, నేటి ఓటమి గెలుపుకు నాంది అన్న రీతిలో ప్రజాక్షేత్రంలో సేవ చేసి ప్రజల అభిమానాన్ని పొందాలన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య, యాతం లక్ష్మ నరేందర్ రెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ముగ్గుల పోటీలతో వెల్లివిరిసిన సంక్రాంతి శోభ

**జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



కోదాడ టౌన్,జనవరి 09 (ప్రజా జ్యోతి): ? సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు సందడిగా సాగాయి. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జయవరపు నరేందర్ నేతృత్వంలో వరుసగా ఆరవ ఏడాది ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. రంగురంగుల ముగ్గులతో కాలనీ వీధులన్నీ పండుగ కళను సంతరించుకున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలతో పాటు ఇటువంటి సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్న జయవరపు నరేందర్ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు మాట్లాడుతూ స్థానిక మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్,నూనె సులోచన, చింతకుంట్ల మంగమణి, తేప్పని శ్రీను కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.





# గురుకులాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

**- ఎస్టీ గురుకుల బాలుర ప్రిన్సిపాల్ ముజీబుద్దీన్**



మిర్యాలగూడ,జనవరి 09,( ప్రజాజ్యోతి ): 2026 -27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,జనరల్ విద్యార్థులు ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మండలం అవంతిపురం తెలంగాణ గిరిజన గురుకుల సంక్షమ పాఠశాల బాలురు ప్రిన్సిపాల్ ఎండి.ముజీబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు కుల, ఆదాయ,నివాసధ్రువీకరణ పత్రం,బోనఫైడ్ సర్టిఫికెట్, పరీక్ష రుసుం 100 రూపాయలు చెల్లించి దరఖాస్తుచేసుకోవాలన్నారు.5వ తరగతి పరీక్షలతో పాటు 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్లను కూడ భర్తీకి అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 09(ప్రజాజ్యోతి)**



:యువత స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా నిలవాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద మామ 90 కిచెన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణు, కొండపల్లి దిలీప్ రెడ్డి, జహీర్, పందిరి మల్లేష్, చెంచాల నిఖిల్ నాయుడు, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, టైసన్, నిర్వహకులు ఉయ్యాల ప్రభుకుమార్, శ్రీకాంత్, ఎల్గూరి యాదగిరి, ఎల్గూరి బాలు, వెంకన్న, కిరణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డిపల్లిగ్రామపంచాయతీలోఘనంగా ముగ్గుల పోటీలు

పెద్దవూర,జనవరి 9(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని బసిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలను అద్భుతంగా నిర్వహించబడ్డాయి ముగ్గుల పోటీలలో నైపుణ్యతను పిల్లలు తమ ప్రతిభ చక్కగా ప్రదర్శించారు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తుడుశీ శ్రావణి రాకేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి, గ్రామ సర్పంచ్ కూతురు తుడుశీ జ్ఞానశ్రీ కి బహుమతి అందజేశారు, తన కూతురు మొదటి బహుమతి అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రావుల విజయ, ప్రధాన ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, సైదులు ,తదితరులు పాల్గొన్నారు.



# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

## భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్

**హుజూర్ నగర్ జనవరి 09 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యింది అని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ విమర్శించారు అన్నారు. శుక్రవారం పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇళ్ల పేర్లు



హుజూర్ నగర్ పట్టణ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని అడుగులు లేనివిధంగా మున్సిపాలిటీ ఎలక్షన్స్ రావడంతో హరీభరీగా మంత్రులు వచ్చేసి ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేస్తామని, అందుకు ప్రతి ఒక్కరు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు గతంలో కూడా చాలాసార్లు దరఖాస్తులకే పరిమితం అయ్యాయి కానీ పేదవారికి ఇండ్లు మంజూరు చేయలేదని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని పుర ప్రముఖులు ప్రజలు అందరూ కూడా విజ్ఞతతో ఆలోచించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుందూరు కోటిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పులి నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు కొనసాగించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,జనవరి09(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు క్షమంగా రాకపోకలు సాగించుటకు పారిశ్రామిక వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలో లేదా అవసరం ఉన్నంతవరకే రాకపోకలు సాగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ తో కలిసి సిమెంట్ కంపెనీ, రైస్ మిల్లర్స్, లారీ ఓనర్స్ ప్రతినిధులతో వెబ్ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై హైదరాబాద్ నుండి ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు ఆంధ్రకు రాకపోకలు సాగిస్తున్నందు వలన తేలికపాటి వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల భద్రతను, ట్రాఫిక్ రద్దీని నివారించుటకు, పండుగ కాలంలో వాహనాలు సాఫీగా ప్రయాణించుటకు హైవేపై భారీ లోడ్ వాహనాల రాకపోకలను తగ్గించవలసిందిగా నిర్ణయించినట్లు తెలిపారు.లారీ ఓనర్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్లు, సిమెంట్ కంపెనీ ప్రతినిధులు వారి యొక్క ఉత్పాదనలను ఎగుమతి దిగుమతులను పురస్కరించుకొని జనవరి 10 నుండి 18 వరకు లారీలు, ట్రక్కులు, ఇతర భారీ వాహనాలను




ప్రత్యామ్నాయ మార్గాలలో రద్దీ తక్కువ ఉన్న రూట్లో వెళ్లాలని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి తగ్గించుకోవాలని అవసరమైన సరుకులు,అత్యవసర సరఫరాలను తరలించే క్రమంలో సంబంధిత పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారుల నుండి తగిన అనుమతి పొందిన పక్షంలో మినహాయింపు ఇవ్వబడుతుందని తెలిపారు.

# జాతీయ కథల పోటీలలో స్థానం

**మునుగోడు, జనవరి,09 (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో చదివే విద్యార్థి శ్రీవల్లి. బాల చెలిమి పిల్లల వికాస పత్రిక వారు బాల చెలిమి జాతీయ కథల పోటీ 2025లో నిర్వహించడం జరిగింది.ఈ కథల పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలలోనీ విద్యార్థిని, విద్యార్థులు చాలా మంది కథలు రాయడం జరిగింది. ముఖ్యంగా పిల్లలను సృజనాత్మకతలను వెలికి తీసి వారిలో వ్యక్తీకరణ నైపుణ్యాలను మెరుగుపరచడానికి దానికి అవసరమైన అవగాహన కలిగించడానికి చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ విశేష కృషి చేస్తూ ఉంది. విద్యార్థులతో పలు రంగాల నిపుణులతో బాల చెలిమి ముచ్చట్లు నిర్వహించింది. తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలలో పిల్లలు రాసిన కథలను పది సంకలనాలుగా పెద్దలు రాసిన పిల్లల కథలను పది సంకల నా లుగా వెలువరించింది. బాలల దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి కథల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కొంపల్లి స్కూలు లో పదవ తరగతి చదువుతున్న, దాం శ్రీవల్లి, తండ్రి, దాం శంకర్ అనే విద్యార్థిని రాసిన "చిలుక పెంపకం" అనే కథ జాతీయ కథల పోటీల్లో ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూడాపూర్ వెంకటనారాయణ మరియు ఉపాధ్యాయులు శ్రీవల్లిని అభినందించడం జరిగింది.

